మహనీయుల త్యాగంతోనే..

స్వాతంత్య్ర ఫలాలు



జెండా ఆవిష్కరణలో దద్దాల నారాయణ యాదవ్, బన్నీ, గఫార్, కస్తూరిరెడ్డి



కనిగిరిలో జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నేతలు



పామూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నేతలు

● రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కనిగిరి రూరల్: మహనీయుల త్యాగాల, పోరాటాల ఫలితమే స్వాతంత్య్ర ఫలాలని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను దద్దాల నారాయణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జాతీయ నేతల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. నేటి ప్రభుత్వాల పాలనలో అనేక వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్య్రోద్యమంలో మహనీయుల త్యాగస్ఫూర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, యక్కంటి శ్రీను, జి.బొర్రారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, మూలే గోపాలిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, కస్తాల బాలాజీ, డాక్టర్ రసూల్, సందాని, వెంకటరెడ్డి, శివ, రాజశేఖరరెడ్డి, నాగమణి, నాగూర్‌బీ, షకీలా, సుస్మిత, దాసరి మురళీ, చింతం శ్రీను, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీఓ, రెవిన్యూ, మండల పరిషత్, మున్సిపల్, ప్రభుత్వ ఆస్పత్రి తదితర చోట్ల జాతీయ జెండాను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ హనుమంతరావు, సూపరింటెండెంట్ అబ్దుల్ కలాం, ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. స్వాతంత్య్ర సమర యోధుడు గదర్ పార్టీ వ్యవస్థాపకుడు దరిశి చెంచయ్య భవన్(సీపీఐ కార్యాలయం) వద్ద సీపీఐ నాయకుడు సయ్యద్ యాసీన్, వై రవీంద్ర బాబులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు సన్మానం చేశారు. స్వాతంత్య్రపోరాటంలో దరిశి చెంచయ్య పోరాట పటిమ గూర్చి వివరించారు. బ్యంగి సుబ్రహ్మణ్యం, జి.రామారావు, జి.బాలిరెడ్డి, పవన్ కళ్యాణ్, ఇప్రాజ్, ఖాశిం వలి, మాజీ ఎంపీటీసీ నగరకంటి సుబ్బారావు, గయాజ్, అంరుల్లా, మీరావలి పాల్గొన్నారు.

పామూరు: మండలం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్ చాంద్‌బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంవద్ద డీటీ పృథ్వీరాజ్, సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై యం.సైదుబాబు, సింగిల్‌విండో కార్యాలయంలో సీఈఓ యస్.శేషిరెడ్డి, పామూరు మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ రాగమ్మ, యాదాల వెంకట సాయికిరణ్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపీడీవో బొల్లినేని సురేష్, ఏఓ ఊట్ల శ్రీనివాసులు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, ఏపీఓ మాల్యాద్రి, ఎంపీటీసీలు షేక్.అబ్దుల్, గోవిందయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, షేక్.గయాజ్, శ్రీరాం శ్రీను, పాలేటి ప్రేమ్ పాల్గొన్నారు.

వెలిగండ్ల: విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తహసీల్దార్ ఎం సువర్ణ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, గ్రామ సచివాలయాలు, జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఎమ్మార్సీ, ఐసీడీఎస్, వ్యవసాయ, పశువైద్యశాల, పీహెచ్‌సీ, కరెంట్ ఆఫీసు, అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, యూపీ స్కూల్స్, ప్రాథమిక పాఠశాలలు, అన్ని గ్రామ సచివాలయాల్లో సర్పంచులు జెండా ఎగురవేశారు. వివిధ పాఠశాలల్లో ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. హుస్సేన్‌పురం గ్రామ సచివాలయం, పెరుగుపల్లి ప్రాథమిక పాఠశాలల్లో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి, సర్పంచ్ దద్దాల మంజుభార్గవి జెండా ఎగురవేశారు. తహసీల్దార్ ఎం సువర్ణ, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీలు వై భారతియాదవ్, టి.మేరిపుష్ప, సర్పంచ్ టి.సురేష్‌బాబు, ఎంఈఓలు, దేవిరెడ్డి రామిరెడ్డి, దాసుప్రసాద్, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఎంపీటీసీలు చిలకల వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శులు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూఢమంచు వెంకటేశ్వర్లు, ఉప్పలపాడు ఎంపీయూపీలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్, సర్పంచ్ యంబటి ప్రవీణ్, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, పంచాయతీలో సర్పంచ్ శ్రీరామ పద్మావతి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ డి.మంజునాథరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బి.ప్రేమ్ కుమార్, కేజీబీవీలో ఎస్ఓ రేష్మ, పీఎంసీ చైర్మన్‌లు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం గావించారు. వైద్యశాల, ఎంపీడీఓ కార్యాలయం, వ్యవసాయ పలుకార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. కదిరి బాబూరావు విద్యాసంస్థలో సీపీ కదిరి పార్థసారది జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ఈఓపీఆర్‌డి కె.సుందరరామయ్య, పీఎస్ రాంప్రసాద్, ఏపీఓ వాక్యవతి, సర్పంచ్ బొట్లా చిరంజీవి, ఎంపీటీసీలు జాజుల తిరిపాలు, బి.తిరుపతిరెడ్డి, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, బత్తుల రమాదేవి, ముదుమాల రాములమ్మ, గోను సరస్వతి, పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కె లలిత, తహసీల్దార్ బి.దిలీప్‌కుమార్, ఏఓ కృష్ణారావు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు విద్యాకమిటీ బహుమతులు అందజేశారు.

కనిగిరి రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని మున్సిపల్, మెప్మా, సచివాలయ శాఖల ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. మహనీయుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్య్ర ఫలాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, దాసరి మురళీ, చింతం శ్రీను, మెప్మా టీఎంసీ రఘు, మేనేజర్ ప్రసాద్, ఏఈ కోటేశ్వరరావు, న్యాయవాది సుమైర్, బన్ను తదితరులు పాల్గొన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఎస్ఎంసీ చైర్మన్ పందిటి మోహన్ జెండా ఆవిష్కరణ చేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జడ్జి కె.భరత్‌చంద్ర ఎగురవేశారు. కోదాడ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, కనిగిరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

సింగరాయకొండ: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కట్టా శోభారాణి, అలాగే ఎంఈఓ, ఉపాధి హామీ పథకం, మండల మహిళా సమాఖ్య కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ సీహెచ్ హజరత్తయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై టి.శ్రీరామ్, సింగరాయకొండ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తాటిపర్తి వనజ జెండా వందనం చేశారు. పాకల అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో వాసవీ వనితాక్లబ్ అధ్యక్షురాలు యేల్చూరి భవాని ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు కోట రాము, పబ్బిశెట్టి శ్రీనవాసులు, జిల్లా మురళి, కొత్తమాసు ఉదయలక్ష్మి, శ్రీరాం సుశీల పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ సోమశేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కృష్ణ బాజీబాబు, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్వప్న కుమారి, పొగాకు బోర్డులో వేలం కేంద్రం అధికారి జి.సునీల్ కుమార్, కొండపి సీహెచ్‌సీలో డాక్టర్ వరలక్ష్మి, పెట్లూరు పీహెచ్‌సీ డాక్టర్ అనూష జాతీయ జెండా ఎగురవేశారు. కొండపి మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు 200 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందించారు.

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అల్లూరయ్య, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్యాలయ ఆవరణంలో ఏఓ వెంకటేష్, గీతాంజలి స్కూల్లో ఎంఈఓ రంగయ్య తదితరులు జెండా వందనం చేశారు.

టంగుటూరు: స్థానిక రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, పొగాకు వేలం కేంద్రంలో నిర్వహణాధికారి శ్రీనివాసరావు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై పున్నారావు జెండా ఎగరవేశారు. జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ రావూరి స్నేహ చేతుల మీదగా బహుమతులు అందించారు. జయవరంలో సర్పంచ్ మల్లవరపు పేరమ్మ జెండా ఎగురవేసి, మాజీ సైనికుడు మల్లవరపు వెంకట సుబ్బారెడ్డిని సన్మానించారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహశీల్దార్ పి.అరుణ, అలాగే ఎంపీడీఓ, ఎంఈఓ, ఏపీఓ, ఏపీఎం, అగ్రికల్చరల్ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

పొన్నలూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వి.పుల్లారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కల్పన, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజేష్, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ రవిచంద్రబాబు, జూనియర్ కళాశాల్లో ప్రిన్సిపాల్ జి.రాజేంద్రబాబు జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాలల్లో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



ఉప్పలపాడులో దేశనాయకుల వేషధారణ విద్యార్థులతో వైస్ ఎంపీపీ,సర్పంచ్, నాయకులు



పాకల అంబేడ్కర్ నగర్ పాఠశాల వేడుకల్లో వాసవీ వనితా క్లబ్ సభ్యులు



సింగరాయకొండ శ్రీరాంనగర్ ప్రాథమిక పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు



కొండపిలో 200 మీటర్ల తిరంగా ర్యాలీ



కొండపి కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు



మర్రిపూడిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



టంగుటూరు పొగాకు బోర్డులో జెండా ఎగురవేస్తున్న శ్రీనివాసరావు



జయవరంలో మాజీ సైనికుడు మల్లవరపు వెంకట సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్



జరుగుమల్లి రెవెన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జి తహశీల్దార్ అరుణ



అనంతవరంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరాజు



పొన్నలూరులో జెండా వందనం చేస్తున్న ఎస్సై రాజేష్



పొన్నలూరులో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రబాబు



కనిగిరి దరిశి చెంచయ్య భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



పామూరులో ఉప్పుతో చేసిన భారతదేశ పటం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు



హుస్సేన్‌పురం సచివాలయలో జెండా ఎగురవేస్తున్న దద్దాల మంజుభార్గవి



సీఎస్‌పురంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు, నాయకులు



వెలిగండ్లలో జెండా ఆవిష్కరణలో తహసీల్దార్, జెడ్పీటీసీ, ఎంపీపీలు



శీలంవారిపల్లె కేబీఆర్ విద్యసంస్థలో జెండా ఎగురవేస్తున్న కదిరి పార్థసారథి



హనుమంతునిపాడులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి

కుప్తంగా క్లుప్తంగా

సుబ్బారెడ్డిని పరామర్శించిన దద్దాల



యర్రంరెడ్డి సుబ్బారెడ్డి పరామర్శిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్

వెలిగండ్ల: ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ యర్రంరెడ్డి సుబ్బారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ వెలిగండ్లలో ఉన్న యర్రంరెడ్డి సుబ్బారెడ్డి గురువారం రాత్రి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, సర్పంచ్ టి. సురేష్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గజ్జల వెంకటరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలు, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, బొబ్బా వెంకటరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దద్దాల

హనుమంతునిపాడు: మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. వాలిచర్లలో గాండ్లపర్తి వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువుకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ముప్పాళ్లపాడు పంచాయతీ వీరగారెడ్డిపల్లిలో పోలు వీర నారాయణమ్మ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. హనుమంతాపురంలోని బత్తుల వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించారు. మహ్మదాపురం పంచాయతీ [illegible] పాల్గొన్నారు.

హవ్వా.. ఇదేమీ చోద్యం..

అర్హత లేకుండా ఏఎంసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన టీడీపీ నేతలు



జెండా ఆవిష్కరణలో పామూరు మండల టీడీపీ నేతలు, పక్కన ఏఎంసీ కార్యదర్శి

[illegible] నియోగానికి పాల్పడుతున్నారు. కనీసం [illegible] వైఎస్సార్ సీపీ నేతలు తెలిపారు.

పశు వైద్య శిబిరాలతో ఎంతో మేలు



పశుపోషకులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

సింగరాయకొండ: పశువైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల సకాలంలో పశువుల వ్యాధులను గుర్తించి చికిత్స చేయడానికి అవకాశం కలుగుతుందని కొండపి పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ నర్రావానిపాలెంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి హజరత్ పశువులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. పాకల, పొన్నలూరు డాక్టర్లు చంద్రశేఖర్, కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.
